క్లుప్తంగా

మొక్కలు ఎండకుండా చర్యలు తీసుకోవాలి



ధర్పల్లి: ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో మొక్కలు ఎండిపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని డీఆర్‌డీవో సాయాగౌడ్ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని హొన్నాజీపేట్ గ్రామంలోని నర్సరీని శనివారం ఆయన పరిశీలించారు. వర్షాకాలంలో చేపట్టే హరితహారం కోసం అవసరమైన మొక్కలను నర్సరీలో సిద్ధం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. మొక్కలకు రెండు సార్లు నీళ్లు పట్టాలని సూచించారు. నర్సరీలోని మొక్కలు, వాటి సంఖ్య గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో బాలకృష్ణ, ఏపీవో వినోద ఉన్నారు.

జడ్జీలను కలిసిన బార్ సభ్యులు



ఖలీల్‌వాడి: నగరంలోని జిల్లా జడ్జి సునీతా కుంచాలతోపాటు ఇతర జడ్జిలు కనకదుర్గ, శ్రీనివాస్, చిరంజీ, ఆశా లత, శ్రీకాంత్‌బాబు, శ్రీనివాసరావును శనివారం నూతన బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వసంతరావు, ఉపాధ్యక్షులు రాజు, కోశాధికారి దీపక్, స్పోర్ట్స్ సెక్రటరీ ఆయూబ్, లైబ్రరీ సెక్రటరీ పిల్లి శ్రీకాంత్, కవిత రెడ్డి, చక్రవర్తి, శివాజీబోస్లే, రవి, లక్ష్మీనారాయణ, అరేటి. నారాయణ, రజిత, తదితరులు ఉన్నారు.

నిబంధనలను పాటించని బడులపై చర్యలు తీసుకోండి



నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రయివేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. నగరంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లను ప్రారంభించిన ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పలు విద్యాసంస్థలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రచారం చేసుకుంటున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలన్నారు. గణేష్, వేణు, రాహుల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎన్నికల షెడ్యూల్ విడుదల

ఖలీల్‌వాడి: జిల్లా అడ్వొకేట్స్ పరస్పర సహకార పరపతి సొసైటీ ఎన్నికల షెడ్యూల్‌ను శనివారం ఎన్నికల అధికారులు సీనియర్ న్యాయవాదులు ఎర్రం విగ్నేష్, శైలేష్ కుమార్ దేశ్‌ముఖ్ విడుదల చేశారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను నాలుగు డైరెక్టర్ పదవులకు నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఏప్రిల్ 22, 23 తేదీలలో నామినేషన్ల స్వీకరణ, 24న నామినేషన్ల పరిశీలన, 28న ఎన్నికలు నిర్వహిస్తామని వారు వెల్లడించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు. సొసైటీలో మొత్తం 392 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నారు.

నేడు శ్రీ వైష్ణవ సేవా సంఘం ఆత్మీయ సమ్మేళనం

నిజామాబాద్ సిటీ: నగరంలోని గాజుల్‌పేట్ ఎంజీ ఫంక్షన్ హాల్‌లో నేడు(ఆదివారం) శ్రీ వైష్ణవ సేవా సంఘం రజతోత్సవం సందర్భంగా సన్నాహక సమావేశం, ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాళై ఆచార్య నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఆత్మీయ సమ్మేళనము కార్యక్రమం మొదలవుతుందని, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మాజీమంత్రి సముద్రాల వేణుగోపాలచారి, విశిష్ట అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శృంగారం తిరువేంగళాచార్యులు, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కండ్లకుంట యాదగిరాచార్యులు, గౌరవ సలహాదారుడు చిలకమర్రి లక్ష్మీనాథాచార్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేనాపతి మోహన్, రాష్ట్ర గౌరవ సలహాదారుడు బీయన్ చార్యులు, జిల్లా సంఘం అధ్యక్షుడు సారంగపాణి శ్యామ్‌సుందరాచార్యులు, నేపథ్య గాయకుడు కోమాండూరి రామాచారి హాజరుకానున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ వర్సిటీ లో ఎన్ఎస్‌యూఐ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు క్రీడాపోటీలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో శనివారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా వర్సిటీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం మాట్లాడుతూ.. క్విజ్ పోటీలు విద్యార్థుల వికాసానికి ఎంతో ఉపయోగపడుతాయన్నారు. నాయకులు శీను రాథోడ్, సాగర్ నాయక్, రాజేందర్, సాయి పవన్, నవీన్ కుమార్, కృష్ణ, ముస్తఫా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న గడువు

- నగరంలో ఆస్తిపన్ను వసూలుకు..
- టార్గెట్‌ను చేరుకునేందుకు అధికారుల ప్రత్యేక ప్రణాళిక

కార్పొరేషన్ రిపోర్ట్



నగరంలో ఆస్తి పన్ను వసూలు చేస్తున్న అధికారులు

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆస్తి పన్ను టార్గెట్ రూ.42కోట్లు పెట్టుకున్నా, ఇప్పటికే రూ. 38 కోట్ల వరకు వసూలు అయ్యాయి. ఆర్థిక సంవత్సరం ముగియనున్న ఈ నెల 31(ఆదివారం)చివరి రోజు కూడా మరో రూ. 2కోట్ల వరకు ఆస్తి పన్ను వసూలు చేయడానికి అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అందరు కుస్తీపట్టనున్నారు. గత ఏడాది కేవలం రూ. 33కోట్లు మాత్రమే వసూలైంది. ఈ ఆర్థిక సంవత్సరం మాత్రం నెల రోజుల నుంచి ఆస్తి పన్ను వసూళ్ల కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. 49మంది రెవెన్యూ సిబ్బంది నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు పన్నులు వసూలు చేయడానికి స్పెషల్‌డ్రైవ్ చేపట్టారు. గత ఐదు రోజుల్లో రూ. 3కోట్లు వసూలు చేయగా, ఆర్థిక సంవత్సరం చివరి రోజు అయినా అధికారులు, ఉద్యోగులు పన్ను వసూలు కోసం ప్రణాళిక రూపొందించారు. పన్ను వడ్డీలపై 90శాతం వెసులుబాటు కల్పించడంతో ఎలాగైనా వందశాతం పన్ను రాబట్టడానికి అధికారులు, సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు.

ఆదివారం సెలవు లేకుండా..

ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం ఒక్క రోజు మాత్రమే గడువు ఉంది. దీంతో ఒక్క రోజు రూ. 2కోట్ల టార్గెట్‌ను అధికారులు పెట్టుకున్నారు. అధిక మొత్తంలో ఆస్తి పన్ను రాబట్టడానికి అధికారులు, ఉద్యోగులు కుస్తీ పడుతున్నారు. ఆస్తి పన్ను స్వీకరణకు ఆదివారం సెలవు రోజున కూడా మున్సిపల్ కార్యాలయం తెరిచే ఉండనుంది. అందరు ఆస్తి పన్ను చెల్లించాలని అధికారులు కోరుతున్నారు. బకాయిలు ఉన్న వారు 90శాతం వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆస్తి పన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని అధికారులు కోరుతున్నారు.

సెలవులు రద్దు చేశాం..

ఆస్తి పన్ను వసూళ్ల కోసం అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేశాం. అధికారులు, ఉద్యోగులు అందరు విధుల్లోనే ఉంటున్నారు. కచ్చితంగా ఆస్తి పన్ను అధిక మొత్తంలో వసూలు చేయడానికి నిరంతరం శ్రమిస్తున్నాం. సమష్టి కృషితోనే ఆస్తి పన్ను వసూలు అయ్యాయి. నేడు ఒక్క రోజు అవకాశం ఉన్నందున రూ. 2కోట్ల వరకు ఆస్తి పన్ను రాబట్టడానికి ఉదయం నుంచి రాత్రి వరకు శ్రమించనున్నారు. – రాజేంద్రకుమార్, డిప్యూటీ కమిషనర్

పెంచిన ఫీజులను తగ్గించాలి





తెయూలో నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు.. ప్రిన్సిపాల్ ఆరతికి వినతిపత్రం అందజేత

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో కాన్వకేషన్ ఫీజును ఒకేసారి రూ.700 నుంచి రూ.3,500కు పెంచడం సరికాదని, వెంటనే తగ్గించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వర్సిటీ పీడీఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో పరిపాలనా భవనం ఎదుట నిరసన నిర్వహించారు. పీడీఎస్‌యూ కార్యదర్శి జయంతి మాట్లాడుతూ.. వర్సిటీ ఇన్‌చార్జి వీసీ, రిజిస్ట్రార్‌లు ఇష్టం వచ్చినట్లు సర్టిఫికెట్స్ ఫీజులు పెంచడం సిగ్గుచేటన్నారు. ఫీజులను తగ్గించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు ప్రిన్స్, రవీందర్, అక్షయ్, ఆకాష్, హన్మండ్లు, మహేష్ పాల్గొన్నారు.

గిరిజన శక్తి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో..

కాన్వకేషన్ ఫీజును వెంటనే తగ్గించాలని కోరుతూ గిరిజన శక్తి విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సీహెచ్.ఆరతికి వినతిపత్రం అందజేశారు.

ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..

తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని వర్సిటీ ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు దినేష్ మాదిగ పేర్కొన్నారు. ఫీజులను తగ్గించాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపతామని హెచ్చరించారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం



నర్సరీని పరిశీలిస్తున్న అధికారులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలో వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నామని ఎంపీడీవో లింగం నాయక్ తెలిపారు. మండలంలోని ఒడ్డెర కాలనీ, మంచిప్ప, తదితర గ్రామాల్లో తాగునీటి సమస్యపై వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి శనివారం శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా లీకేజీల వల్ల నీరు వృథాగా పోకుండా మరమ్మతులు చేపట్టారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ లేని అమ్రాబాద్, బైరాపూర్, తదితర గ్రామాల్లో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. నీటి సమస్య ఉన్న గ్రామాల్లో బోరుబావుల నుంచి ప్రజలకు తాగునీటిని సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేపడుతామన్నారు. నీటి సమస్య ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. నర్సరీల్లోనూ మొక్కలకు ప్రతిరోజు నీటిని పట్టాలని, మొక్కలు ఎండిపోకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక





బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న భూపతిరెడ్డి.. ఇందల్వాయిలో..

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శనివారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కమ్మ రాజకీయ ఐక్య వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ గోపాలం విద్యాసాగర్‌రావు, పార్టీ ప్రతినిధులు అమృతాపూర్ గంగాధర్, వాసుబాబు, ధర్మాగౌడ్, శ్యాంసన్, మురళి, పిచ్చయ్య, సాయిబాబా, ఎంబీ బాబా, ఇర్ఫాన్, సోమనాథ్, రమేష్ ఉన్నారు.

ఇందల్వాయి: ఇందల్వాయి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేసేందుకే కాంగ్రెస్‌లో చేరినట్లు గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మాజీ చైర్మన్ మొచ్చె గోపాల్, మాజీ వైస్ ఎంపీపీ ముత్తెన్న, డైరెక్టర్ మల్లారెడ్డి, ఇట్టెడి బాల్‌రెడ్డి, గొల్ల శ్రీనివాస్, నవీన్‌గౌడ్, మారుతి తదితరులు ఉన్నారు.

పీవీకి భారతరత్నపై హర్షం



నిజామాబాద్ సిటీ: భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రదానం చేయడంపై బ్రాహ్మణ సంక్షేమ సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బ్రాహ్మణ జాతికి ఎంతో గర్వకారణమని సంఘం ఇందూరు అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ అన్నారు. నగరంలోని బ్రాహ్మణ సంక్షేమ సంఘం కార్యాలయంలో శనివారం పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దేశ్‌ముఖ్ మాట్లాడుతూ.. రాష్ట్రపతి చేతుల మీదుగా పీవీ కుమారుడు పీవీ ప్రభాకర్ పురస్కారం అందుకోవటం సంతోషంగా ఉందన్నారు. సంఘ సభ్యులు రొట్టె సురేష్ శర్మ, పుల్కల్ రమేష్, లక్ష్మీ నారాయణ, భరద్వాజ్ పాల్గొన్నారు.

దీర్ఘకాలిక రుణాలను చెల్లించాలి



మాట్లాడుతున్న సొసైటీ ప్రతినిధులు

నిజామాబాద్‌రూరల్: రైతులు తీసుకున్న దీర్ఘకాలిక రుణాలను చెల్లించాలని గుండారం ప్రాథమిక సహకార సంఘం సీఈవో అనంతలక్ష్మీ పేర్కొన్నారు. మండలంలోని గుండారం ప్రాథమిక సహకార సంఘం పరిధిలో శనివారం పీఏసీఎస్ చైర్మన్ దాసరి శ్రీధర్ అధ్యక్షతన మహాజనసభను నిర్వహించారు. ముందుగా పీఏసీఎస్ అధికారి లింబారెడ్డి గత మూడు నెలల ఆదాయ, వ్యయాలను రైతులకు చదివి వినిపించారు. అనంతరం సీఈవో అనంతలక్ష్మీ మాట్లాడుతూ... క్రాఫ్ లోన్‌లు, గోల్డ్ లోన్లు సహకార సంఘం పరిధిలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 10 నుంచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తీర్మానం చేశారు. డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం





సిరికొండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్‌డీవో సాయాగౌడ్.. ధర్పల్లిలో..

సిరికొండ: మండల కేంద్రంతోపాటు గడ్కోల్, కొండాపూర్, పెద్దవాల్గోట్ గ్రామాల్లో శనివారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్‌డీవో సాయాగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యంకు క్వింటాలుకు రూ.2203, కామన్ గ్రేడ్ ధాన్యంకు రూ.2183 అని తెలిపారు. డీపీఎం సాయిలు, సీసీలు శేఖర్, పుష్ప, రాజేందర్, నర్సయ్య, వీవోఏ రాంచందర్,సమాఖ్య అధ్యక్షురాలు సునీత, జయ, నాగమణి ఉన్నారు.

ధర్పల్లి: మండలంలోని హొన్నాజీపేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్‌డీవో సాయా గౌడ్ శనివారం ప్రారంభించి, మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. ఎంపీడీవో బాలకృష్ణ, మాజీ సర్పంచ్ భగవాన్‌రెడ్డి, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

వినాయకుడి విగ్రహ ప్రతిష్ఠాపన



నిజామాబాద్‌రూరల్: మండలంలోని ఖానాపూర్ గ్రామం విఠలేశ్వర్‌నగర్‌లో వినాయకుడి విగ్రహాన్ని శనివారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రతిష్ఠించారు. అనంతరం వినాయకుడికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు కోర్వ రాజేందప్రసాద్, నరేష్‌రెడ్డి, రమేష్, లింగన్న, ఉషన్న, కోటయ్య, రాజు, మోహన్, చిరంజీవి, జనార్దన్, గంగాధర్ పాల్గొన్నారు.

ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు ప్రారంభం



మోపాల్: మండలంలోని నర్సింగపల్లి ఇందూరు తిరుమలలో శనివారం నవ వర్ష బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గంగోత్రి రామానుజదాసు స్వామి వారు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేసి, మాట్లాడారు. లోకకళ్యాణార్థం చేస్తున్న బ్రహ్మోత్సవాలు అంటే స్వామికి అత్యంత ప్రీతికరమని పేర్కొన్నారు. సంగీత దర్శకులు, గురువులు రామాచారి, ఆలయ ధర్మకర్తలు నర్సింహ్మా రెడ్డి, విజయసింహారెడ్డి, యజ్ఞాచార్యులు శ్రీమన్నారాయణ శిఖామణి, శ్రీఖరాచార్యులు, సంపత్ కుమారాచార్య, రోహిత్ కుమారాచార్య, రవిందర్ యాదవ్, నరాల సుధాకర్, నర్సారెడ్డి, భాస్కర్, ప్రసాద్, రమేష్, మురళి, నరేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగనాథుని ఆలయంలో పూజలు

బాల్కొండ: జలాల్‌పూర్‌లోని రంగనాథుని ఆలయంలో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుణ్యాహవచనం, హోమం చేపట్టారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మోపాల్: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వారు మోపాల్ ఎంపీడీవో కార్యాలయ ఇన్‌చార్జికి వినతిపత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,769 గ్రామపంచాయతీల్లో వేలాదిమంది మల్టీపర్పస్ కార్మికులకు సుమారు 5, 6 నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల కోసం ప్రత్యేక నిధి, బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. నాయకులు సీహెచ్ సాయగౌడ్, శేఖర్, లక్ష్మణ్, గంగాధర్, రాములు, తోకల రాజు, విటల్, సురేష్ పాల్గొన్నారు.


సంక్షిప్తం

ఇంగ్లిష్‌పై అవగాహన సదస్సు



ధర్పల్లి: మండల కేంద్రంలోని లిటిల్ హార్ట్స్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఇంగ్లీష్‌పై అవగాహన కల్పించేందుకు ఈఎల్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి నాటిక, పాటలు, నృత్య రూపంలో ప్రదర్శన చేశారు. కరస్పాండెంట్ అల్లాడి శ్రీకాంత్, హెచ్‌ఎం సాధన, సిబ్బంది ఉన్నారు.

గైని గంగారాంనకు సన్మానం



సుభాష్‌నగర్: టీఎన్జీవో కేంద్ర సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గైని గంగారాంను శనివారం టీఎన్జీవో కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. సంఘ ప్రతినిధులు శేఖర్, పోలశ్రీనివాస్, సతీష్, జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, దినేష్ బాబు, వసుమతి దేవి, ఉమా కిరణ్ పాల్గొన్నారు.

నేడు పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక

నిజామాబాద్‌నాగారం: నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో నేడు(ఆదివారం) పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు అఖిల భారత పద్మశాలి సంఘం సెంట్రల్ బోర్డు సభ్యుడు దాసరి నర్సింలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పద్మశాలి కులబాంధవులందరు తమ కుటుంబంలోని పెళ్లిలకు వచ్చిన వధువు, వరుడి ఫొటో బయెడేటాను కమిటీ సభ్యుల ద్వారా నమోదు చేసుకొని విజయవంతం చేయాలని కోరారు.

ఉపన్యాస పోటీలు



నిజామాబాద్ సిటీ: చంద్రశేఖర్ కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం రోటరీ క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నీరు, స్వచ్ఛత అనే అంశంపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. విజేతలకు క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ బహుమతులు, గిఫ్ట్ ఓచర్లు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. రోటరీ సభ్యులు ఆకుల అశోక్, పార్సీ రాజేశ్వర్, ప్రకాష్, పాఠశాల సిబ్బంది చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సొసైటీ మహాజన సభ



డిచ్‌పల్లి: మండలంలోని బర్దిపూర్ సొసైటీ మహాజన సభ శనివారం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో పలు తీర్మానాలను ఆమోదించారు. రైతులకు హమాలీ చార్జీలు చెల్లించాలని, రుణం పొందని, రుణం తీసుకోని రైతులకు వాటా ధనం చెల్లించాలని, రైతు రుణమాఫీ త్వరగా అమలు చేయాలని, వరి ధాన్యం క్వింటాలుకు రూ.500 బోనస్ ఈ సీజన్ నుంచే చెల్లించాలని తీర్మానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే సొసైటీ కార్యదర్శి జాజుల రాజేశ్వర్ పదవీ విరమణ సందర్భంగా రాజేశ్వర్ దంపతులను సన్మానించారు.

రైతులకు అవగాహన

కమ్మర్‌పల్లి: మండలంలోని నర్సాపూర్‌లో రైతులు, గ్రామస్తులకు రోడ్లపై ధాన్యం ఆరబోతపై ఎస్సై రాజశేఖర్ శనివారం అవగాహన కల్పించారు. రోడ్లపై ధాన్యం ఆరబోయడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. పోలీసుల ఆదేశాలను బేఖాతర్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీపై వీగిన అవిశ్వాసం



మాక్లూర్: ఎంపీపీ మాస్త ప్రభాకర్‌పై కాంగ్రెస్‌పార్టీ ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాసం శనివారం వీగిపోయింది. 14 మంది ఎంపీటీసీలలో 9 మంది ఎంపీపీపై అవిశ్వాసం పెట్టాలని కోరుతూ కలెక్టర్‌కు లేఖ అందించారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 10.30 గంటలకు ఆర్డీవో రాజేంద్ర కుమార్ కార్యాలయానికి వచ్చారు. అవిశ్వాసం పెట్టిన 9 మంది కాంగ్రెస్ ఎంపీటీసీల్లో ఒకరు గైర్హాజరయ్యారు. హాలులో ఉన్న ఎంపీటీసీలను సంతకాలను పెట్టాలని ఆర్డీవో కోరగా మరోకరు రావాల్సి ఉందని చెప్పి హాల్‌లో ఉన్న కాంగ్రెస్ ఎంపీటీసీలు బయటకు వచ్చారు. దీంతో సమయం దాటి పోవడంతో ఎంపీపీ ప్రభాకర్‌పై కాంగ్రెస్ ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్లు ఆర్డీవో పేర్కొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	69,000	వెండి (కిలో)	79,000
22 క్యారెట్స్	63,640	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	35	60	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	16	30
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80	– సుభాష్‌నగర్		

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	టిల్లు స్క్వేర్ (తెలుగు) - 10.45, 1.40, 4.35, 7.30, 10.25
స్క్రీన్-2	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (తెలుగు) - 10.45, 1.50, 4.25, 10.25, ఓం భీమ్ బుష్ (తెలుగు) - 7.30
స్క్రీన్-3	ది గోట్ లైఫ్ (తెలుగు) - 1.15, 7.25, 10.40, కలియుగం పట్టణంలో (తెలుగు) - 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	టిల్లు స్క్వేర్ (తెలుగు) - 10.10, 1.10, 7.50, 10.50, ఓం భీమ్ బుష్ (తెలుగు) - 4.20
స్క్రీన్-2	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-తెలుగు) - 12.00, 2.40, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-ఇంగ్లీష్) - 5.20, 8.00, 10.40
స్క్రీన్-3	ది గోట్ లైఫ్ (తెలుగు) - 12.05, 7.00, రజాకార్ (తెలుగు) - 3.45, ఓం భీమ్ బుష్ (తెలుగు) - 10.40
స్క్రీన్-4	క్రూ (తెలుగు) - 10.45, 1.35, 7.40, 10.30, ప్రేమలు (తెలుగు) - 4.25
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (తెలుగు)
లలితామహల్	ఓం భీమ్ బుష్ (తెలుగు)
విజయ్	రజాకార్ (తెలుగు)